
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 24 మే 2024 పేజీలు 8


## ప్రతి గింజ కొనుగోలు వరకు కేంద్రాలు తెరిచి ఉంటాయి

### –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; కల్హారం మండలం లోని వరిగుంతం లో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వారిగుంతం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. గత ఖరీఫ్ లో 2023-24 సీజన్లో 16,994.80 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 389 రైతులకు 3.74 కోట్లు చెల్లించడం జరిగిందని, ఈ యాసంగి 2023 24 లో ఇప్పటివరకు 380 మంది రైతుల నుండి 17,158 గంటల దాన్యం కొనుగోలు చేశారని , ఇంకా సుమారుగా 4000 కింటల ధాన్యమును కొనుగోలు చేసి ఒక వారంలో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరి ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,34,5,66 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం కొనుగోలు కేంద్రాల్లో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,27,707.800 లా మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 52,575 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ 367.23 కోట్లు చెల్లించడం జరిగింది. 123 కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పూర్తయింది అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సబ్జెక్టు వ్యక్తం చేశారు జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా ప్రతిఘటన కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని 34 బాయిల్డ్ బిల్లులు 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు 10,000 ల మెట్రిక్ టన్నుల, మహబూబ్నగర్ జిల్లాకు 40 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 600కు పైగా లారీలు అందుబాటులో ఉన్నామన్నారు. ఇవి కాకుండా అగరముగా 150 లారీల వరకు తెప్పించడం జరుగుతుందన్నారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అకాల వర్షాలకు రైతులు కంగారు పడొద్దని ప్రతి రైతు పండించిన ప్రతి దాన్యం చివరి గింజలను కొనుగోలు పూర్తి చేస్తామని ,ప్రతి సెంటర్ ధాన్యం చివరి గింజ కొనే వరకు కొనుగోలు చేసే వరకు పనిచేస్తుందని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మరావు , సంబంధిత ధాన్యం కొలుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కా వివరాలతో....

# ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఉండాలి

**ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన అందాలి అంటే రైతు ఏ పంట పండిస్తుందో వివరాలు పక్కగా ఉండాలి**

### రాష్ట్ర వ్యవసాయశాఖసంచాలకులు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన , పంట భీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కాగా నమోదైవుండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా వ్యవసాయశాఖ లోని సహాయసంచాలకులు, మండలవ్యవసాయాధికారులు ఉద్యానశాఖఅధికారులు, ప్రణాళికశాఖఅధికారులు, అభ్యుధయ రైతులకు వర్క్ షాప్ ను నిర్వహించారు .ఈ వర్క్ షాప్ కార్యక్రమములో రాష్ట్రవ్యవసాయశాఖసంచాలకులు (డైరెక్టర్) గోపి , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిధిగా విచ్చేసారు ఈ సందర్భముగా మాట్లాడుతూ రాష్ట్రవ్యవసాయశాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకారణంగా పంటనష్టం జరిగినప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకొనుటకు పంటలభీమాపథకంప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనఉపయోగపడుతుందని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం వానకాలం 2024 నుండి పీఎం ఎఫ్బి వై స్కీమ్‌లోనిర్ణయించిందని తెలిపారు


వివరాలు 2లో


## అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల రిపోర్టు వెంటనే మార్పించారు.

**అమీన్ పూర్ పెద్ద చెరువును పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**



అమీన్ పూర్ పెద్ద చెరువు శిఖం భూముల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లకు సంబంధించిన రిపోర్టులను వెంటనే సమర్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నీటిపారు శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం అమీన్ పూర్ పెద్ద చెరువు ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మునిసిపల్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెల్లు తూముల నుండి నీరు కిందికి వెళ్లే కాలువలను కలెక్టర్ పరిశీలించారు. చెరువు తుములకు సంబంధించి మ్యాపులను , నీరు కిందికి వెళ్లే మార్గాలను తూముల వివరాలను అధికారులు కలెక్టర్ కి మ్యాప్ ద్వారా వివరించారు. వెంటనే చెరువుకు సంబంధించిన ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లకు సంబంధించిన రిపోర్టులను అందజేయాలని ఈ సందర్భంగా నేటి శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌లో సూపర్వైజర్ల పాత్ర కీలకం..

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్ర వాల్






వివరాలు 8లో

# పక్కా వివరాలతో

## ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఉండాలి




మొదటిపేజీ తరువాయి...
ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా పంట భీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్షగా నమోదైవుండాలని అన్నారు . ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ప్రయోజనాలు గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు . ఏఈ ఓ ల సమన్వయంతో రైతులకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ప్రయోజనాలు పొందేలా రైతుకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో యూనివర్సల్ కవరేజ్ : ఎంపిక చేయబడిన ఏరియాల్లోని అన్నిఎంపిక చేయబడిన పంటలకు ,పంటల భీమాపథకంవర్తిపచేయడం,

రైతులకు ఉచితం :రైతుల ప్రీమియంవాటాను రాష్ట్రప్రభుత్వం భరిస్తుందని సాంకేతికతఆధారితనమోదు:నమోదుసమయంనుండిదిగుబడిఅంచనా, పంటనష్టంఅంచనా, క్లెయిమ్పరిష్కారంసాంకేతికపరిజ్ఞానాన్నివిస్తృతంగాఉపయోగించడంజరుగుతనే అంశాలపై మాస్టర్ ట్రైనర్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా వ్యవసాయాధికారులు నరసింహారావు , శివ ప్రసాద్, గోవింద్, సి పి ఓ లు బాలశౌరి ,చంద్రశేఖర్ రాజు ,మాన్య , ఉద్యానశాఖఅధికారులు సోమేశ్వర్ రావు ,నర్సయ్య , ఆదర్శ రైతులు , సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

### – గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 1 వరకు జరగనున్నాయి. ప్రతి రోజు ఉదయం 9 నుండి 12 గంటల వరకు మరియు 2 .30 నుండి 5.30పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులందరూ 8 గంటల వరకు పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలని, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్స్ విద్యార్థులకు జారీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలుంటాయని, విద్యార్థులందరూ తమ హాల్ టికెట్స్ నెట్ సెంటర్ నుండి కూడా పొందవచ్చని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జనరల్ విభాగం లో 5,822 విద్యార్థు0లు, ఒకేషనల్ విభాగం లో 288 విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలను ఏర్పాటు చేసాము. పరీక్షలను పర్యవేక్షించడానికి, జిల్లా కలెక్టర్ ఆద్వర్యం లోని హై పవర్ కమిటీ తో పాటు జిల్లా పర్యవేక్షణ కమిటీ ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం , నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షలలో విద్యార్థులు ఎవరికీ కూడా ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు, మొబైల్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని తెలిపారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9603615652 /76710333232 సంప్రదించాలని తెలిపారు. ఇంటర్ పరీక్షలలో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలి మానస్ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 14416 / 180091441655 కి కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని పేర్కొన్నారు.

# ఫ్యామిలీ సర్వే జూన్ 31 తేదీ లోపల అన్ని అంగన్వాడి సెంటర్ పూర్తిచేయాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డైరెక్టర్ వాకాటి కరుణ, నిర్మల క్రాంతి వెస్లీ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డైరెక్టర్ వాకాటి కరుణ, నిర్మల క్రాంతి వెస్లీ, తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో ఫ్యామిలీ సర్వే జూన్ 31 తేదీ లోపల అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో సరిగా పూర్తి చేయాలని సూచించారు.గర్భిణి, బాలింతలను, 0-6 సం,, పిల్లలను కూడా కరెక్ట్ గా గుర్తించి నమోదు చేయాలని తెలిపారు. పిల్లల పెరుగుదలను కరెక్ట్ గా గుర్తించాలని తెలిపారు. వయస్సుకు తగిన బరువు ఎత్తుకు తగిన బరువు కురచదనాన్ని కరెక్ట్ గా నమోదు చేయాలి ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5 డేటాతోని పోల్చుకొని ఏ ఒక్క పిల్లవాడిని కూడా వదలకుండా గుర్తించాలి అని సూచించారు.అలాగే విలేజ్ హెల్త్ రిజిష్టర్ లో నమోదైనటు వంటి డేటాతో కూడా సరిచూసుకోవాలన్నారు.గ్రోత్ మానిటరింగ్ డైవర్సిస్ ని అందరూ సరైన వాటిని తీసుకొని పిల్లల పెరుగుదలను అంచనా వేయాలి. ప్రీ స్కూల్ విద్యకి సంబంధించి ప్రీస్కూల్ సిలబస్ సులభతరంగా, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ఉండేలా కరిక్యులమ్ ని తయారు చేస్తున్నాము దాన్ని ప్రకారమే పూర్వ ప్రాథమిక విద్యని అంగన్వాడి సెంటర్ల లో పిల్లలకి అందించాలాని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, సిడిపిఓస్ , సూపర్ వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లోని కూలీలకు సకాలంలో చెల్లింపులు జరగాలి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం గ్రామీణాభివృద్ధి అధికారి, డి.ఆర్.డి.ఏ. అధికారి శ్రీనివాసరావు ఉపాధి హామీ పథకం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి పై అనగా, కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించి, ఎక్కువ మంది కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొనుట, కూలీలకు సకాలంలో చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకొనుట, కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు (త్రాగు నీరు, షేడ్ నెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, మొదలగు) కల్పించుట, పనులలో నాణ్యత, నర్సరీ ఎస్టిమేషన్స్, అమృత్ సరోవర్ పనులు మొదలగు అంశాలపై మెదక్ జిల్లా సమస్త అదనపు కార్యక్రమ అధికారులతో మరియు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# రైతులకు ఇబ్బందులు లేకుండా త్వరగా కొనుగోలు ట్రాన్స్పోర్ట్ సమస్య తీర్చాలి, జిల్లా కలెక్టర్ కోరిన –జడ్పిటిసి సభ్యురాలు.

## ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్.

కొల్చారం, సూర్య మెజర్ న్యూస్ : ఆరుకాలం పండించిన ధాన్యం. సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల.. దీనికి తోడు ట్రాన్స్పోర్ట్ సమస్య.. రైస్ మిల్లుల మధ్య.. లోడ్ దించకపోవడంతో చేయకపోవడంతో.. తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని. కొల్చారం జడ్పిటిసి.. ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్కు విన్నవించారు... కొల్చారం మండలంలో రైతులు తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని...వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేయగా.... వెంటనే అధికారులకు సూచనలు చేశారు... ఈ కార్యక్రమంలో వరిగుంతం సొసైటీ చైర్మన్ ప్రభాకర్... సొసైటీ సీఈఓ.. రాములు.. మాజీ సర్పంచ్.. తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు పండుగే

▶▶ పంచితే పలువురికి వేడుక ▶▶ అనాధాశ్రమంలో రాగిరి జయాంశ్, జీవాంశ్‌ల పుట్టిన రోజు వేడుక ▶▶ అన్నదానం, పండ్లు పంపిణీ ▶▶ సంపదలో కొంత వితరణ కోసం వెచ్చించాలన్న రాగిరి స్వప్న క్రాంతి దంపతులు ▶▶ సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అన్న అశ్విని ఆంజనేయులు







వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃపుట్టిన రోజు అందరికి పేండుగేనని అలాంటి పండుగ పది మందిలో జరుపుకుంటే వేడుక అవుతుంది అదే పది మందికి సహాయం అందిస్తే ఆనందంగా గుర్తుండి పోతుందని సామాజిక సేవకులు రాగిరి స్వప్న క్రాంతి దంపతులు అన్నారు. పుట్టిన రోజు వేడుకల సందర్భంగా హంగు ఆర్భాటాలకు పోకుండా తమకు చైతనైనంతలో అనాధలు, వృద్దుల మధ్యలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకొని వారికి తమ సహాయం అందజేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని వారు పేర్కొన్నారు. అందులో భాగంగా వారు వారి కవల పిల్లలు అయిన జయాంశ్, జీవాంశ్ ల పుట్టిన రోజు వేడుకలను వారు వనస్థలిపురం గౌతమినగర్‌లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కర్పూరి ఠాకూర్ సమాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అశ్విని ఆంజనేయులు హాజరై డబ్బు సంపాదించడం ముఖ్యం కాదని, ఆర్జించిన సంపాదనలో కొంత మేర వితరణ కోసం వెచ్చించాలని, అలాంటి ఆలోచనతో సామాజిక సేవకులు రాగిరి స్వప్న క్రాంతి దంపతులు ముందుకు రావడం వారి సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకల పేరుతో హంగు ఆర్భాటాలకు పోకుండా ప్రతి ఒక్కరు తమ చేతనైనంత మేర అనాథలు, వృద్దుల కోసం సమయం కెటాయించి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనాథ ఆశ్రమం నిర్వాహకులు బాలేశ్వర్, సత్తార్, ముత్యాలు, కృష్ణవేణి, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌బజార్‌లోని శ్రీనర్సింగ్ మందిరంలో ఘనంగా నర్సింహ్మాస్వామి జన్మదినోత్సవ వేడుకలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్‌,మేజర్‌న్యూస్‌ఃసుల్తాన్‌బజార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ నర్సింగ్ మందిరంలో శ్రీలక్ష్మినర్సింహ్మాస్వామివారి జన్మదినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో దేవాదాయ శాఖ తరపున డిప్యూటీ కమీషనర్ రామకృష్ణారావు,మాజీ ఏమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్,లాల్‌సింగ్,ముఖేష్ సింగ్,సుమీత్ రాఠి, అమిత్ రాఠి,మేఘూరాణి అగర్వాల్, రమేష్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు కమల్‌నాథ్ అగర్వాల్,గోవింద్‌రాఠిలు ప్రత్యేకంగా ముఖ్య అతిథులకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ సక్రమంగా జరిగేలా చూడండి : డి.ఒడ్డెన్న

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ జిల్లాలో మే,జూన్ నెలలో జరిగే ఇంటర్మీడియేట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఏగ్జామినేషన్‌కు జరిగే పరీక్షలు సక్రమంగా,ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పూర్తి ఏర్పాట్లు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా అధికారి డి. ఒడ్డెన్న తెలిపారు. గురువారం నాంపల్లిలోని ఇంటర్మీడియేట్ బోర్డు కార్యాలయంలో ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్స్‌లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 43,689 మంది మొదటి,13,167 మంది ద్వితీయ సంవత్సర పరీక్షను రాసేందుకు విద్యార్థులు హాజరు అవుతున్నారని ఆయన చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో తప్పని సరిగ్గా సి.సి.కెమెరాలు ఉండేవిధంగా,అవి సక్రమంగా పనిచేసేవిధంగా చూసుకోవాలని,పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్,సికింద్రాబాద్‌లలో మొత్తం 135 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఒక్కో కేంద్రంలో ఒక చీఫ్ సూపరింటెండెంట్,ఒక



డిపార్టుమెంటల్ అధికారిని నియమించామని, 5మంది సభ్యులతోకూడిన జిల్లా పరీక్ష కమిటీ,హై పవర్ కమిటీ సభ్యులు,మహ్మద్ అర్షద్ సిద్దిఖీ పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకుగాను 4 ఫ్లయింగ్ స్క్వాడ్,10 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చే సినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను టి.ఎస్.బి.ఐ.ఈ. వెబ్‌సైట్‌నుంచి డౌన్‌లౌడ్ చేసుకోవాలని,తమ హాల్ టిక్కెట్‌లపై ప్రిన్సిపల్ సంతకం లేకుండా పరీక్షకు హాజరు కావచ్చునని ఆయన తెలిపారు.

## టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన వెటర్నరీ యూనివర్సిటీ యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃపి.వి.నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ టి.ఎన్.జి.ఓ.యూనియన్ యూనిట్ అధ్యక్షులు మహ్మద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీనికల్సి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యూనిట్ ప్రతినిధులు మాట్లాడుతూ టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవీకి పోటీచేస్తున్న జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీఈసారి తప్పకుండా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఏన్నుక కావడం తథ్యమని వారు జోస్యం పలికారు. ముజీబ్‌హుస్సేనీ చేస్తున్న సేవలను గుర్తించి,ఆయనను, కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన వారిలో ఆర్.సుదర్శన్,జి. ఆంజనేయులు,టి. నరసింహ,మధుసూదన్,టి. రాజ్‌కుమార్,మహేష్‌లు తదితరులు ఉన్నారు.

## పిల్లలతో వేసవి ప్రయాణాలకి చిట్కాలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చిన్నపిల్లలతో ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు చిట్కాలు గురించి అంకురా హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, డాక్టర్ నమిత దేశ్‌ముఖ్ మాట్లా డుతూ మీ పిల్లలు పుష్కలంగా నీరు తాగేలా చూసు కోండి. నిర్జలీకరణం త్వరగా జరగవచ్చు, కాబట్టి వాటర్ బాటిళ్లను తీసుకెళ్లండి మరియు సాధారణ హైడ్రేషన్ బ్రేక్‌లను ప్రోత్సహిం చండి.సూర్యరశ్మి రక్షణ: అధిక తో సన్‌స్క్రీన్‌ని అప్లై చేయడం ద్వారా, తేలికైన, రక్షిత దుస్తులు ధరించడం మరియు వెడల్పుగా ఉండే టోపీలు మరియు సన్‌గ్లాసెస్ అందించడం ద్వారా మీ పిల్లలను సూర్యుడి హానికరమైన కిరణాల నుండి రక్షించండి. రెస్ట్ స్టాప్‌లను ప్లాన్ చేయండి: దూర ప్రయాణాలు పిల్లలకు అలసట కలిగిస్తాయి. వారు తమ కాళ్లను సాగదీయడానికి, రెస్ట్‌రూమ్‌ని ఉపయోగించడానికి మరియు అల్పాహారం తీసుకోవడానికి రెగ్యులర్ బ్రేక్‌లను ప్లాన్ చేయండి. ఆరోగ్యకరమైన స్నాక్స్ ప్యాక్ చేయండి: ప్రయాణ సమయంలో ఫాస్ట్ ఫుడ్ మీద ఆధారపడటం మానుకోండి. ఆకలిని తగ్గించడానికి మరియు శక్తి స్థాయిలను పెంచడానికి పండ్లు, గింజలు మరియు గ్రానోలా బార్‌ల వంటి పోషకమైన చిరుతిళ్లను ప్యాక్ చేయండి.వినోదం:పర్యటన సమయంలో వినోదభరితంగా ఉండేందుకు పిల్లలకు అనుకూలమైన యాప్‌లు లేదా చలనచిత్రాలతో లోడ్ చేయబడిన పుస్తకాలు, బొమ్మలు, గేమ్‌లు లేదా పరికరాలను తీసుకురండి. భద్రత మొదటిది కారు సీట్లు మరియు సీట్ బెల్ట్‌లు సరిగ్గా ఇన్‌స్టాల్ చేయబడి, ఎల్లప్పుడూ ఉపయోగించబడుతున్నాయని నిర్ధారించుకోండి. ఎగురుతూ ఉంటే, మీ పిల్లలతో భద్రతా విధానాలను సమీక్షించండి మరియు ముఖ్యమైన పత్రాలను సులభంగా ఉంచండి. మోషన్ సిక్‌నెస్ కోసం సిద్ధం చేయండి: మీ బిడ్డ చలన అనారోగ్యానికి గురైతే, మీ శిశు వైద్యుడు సిఫార్సు చేసిన మందులు లేదా నివారణలను ప్యాక్ చేయండి. ప్రయాణానికి ముందు భారీ భోజనం మానుకోండి.పరిశోధన వైద్య సదుపాయాలు ప్రయాణానికి ముందు, అత్యవసర పరిస్థితుల్లో మీ మార్గంలో లేదా మీ గమ్యస్థానంలో ఉన్న ఆసుపత్రులు లేదా వైద్య సదుపాయాలను గుర్తించండి.దినచర్యను నిర్వహించండి ప్రయాణం నిత్యకృత్యాలకు అంతరాయం కలిగించినప్పటికీ, పిల్లలు మరింత సులభంగా సర్దుబాటు చేయడంలో సహాయపడటానికి, ముఖ్యంగా నిద్ర షెడ్యూల్‌లతో కొంత స్థిరత్వాన్ని కొనసాగించడానికి ప్రయత్నించండి. ఫ్లెక్సిబుల్‌గా ఉండండి: పిల్లలతో ప్రయాణం అనూహ్యంగా ఉంటుంది. సౌకర్యవంతమైన మరియు సహనంతో ఉండండి మరియు ప్రతి ఒక్కరి సౌకర్యం మరియు భద్రతను నిర్ధారించడానికి అవసరమైన ప్రణాళికలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండండి.

## ముస్లింలకు ఓబిసి, కోటా క్రింద రిజర్వేషన్లను కల్పించడం చెల్లదని కోల్కతా కోర్ట్ ఇచ్చిన తీర్పును స్వాగతించిన (ఓబిసి) బీజేపీ




ఆల్వాల్, మేజర్ న్యూస్ : ముస్లింలకు ఓ. బి. సి. క్రింద రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, వారికి ఓ. బి. సి. క్రింద ఇచ్చిన సర్టిఫికెట్ లను రద్దు చేస్తున్నట్లు కోల్కత్త హై కోర్ట్ నిన్నటి రోజున ఇచ్చిన తీర్పును స్వాగతి స్తున్నామని రాష్ట్ర ఓ. బి. సి. జనరల్ సెక్రటరీ నందనం దివాకర్ అన్నారు. ఈ రోజు ఆల్వాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన జి. హెచ్ ఎమ్. సి ఎన్నికల్లో 30 పైగా సీట్లలో ఓబీసీ రిజర్వేషన్ క్రింద ముస్లింలకు న్యాయం జరిగిందనారు. ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశం లోని అన్ని రాష్ట్రల్లో ఓబీసీ లకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సినియర్ నాయకులు దండుగుల వెంకటేష్, మల్కాజిగిరి కాలేజీ కన్వీనర్ మల్లికార్జున గౌడ్, వినయ్ శంకర్, మల్లికార్జున్ యాదవ్, అజిత్ సాయి, చారి పర్వతాలు,కౌకూరు శ్రీనివాస్, శ్రీ కాంత్, ఎమ్. ప్రదీప్, పద్మిని పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్ : మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలోని నవోదయనగర్ బస్తీలో త్రీ ఫేజ్ సప్లైతో లైన్ ఏర్పాటుకు చేపట్టిన పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ చాలా కాలంగా కాలనీ లో కొంత విద్యుత్ అంతరాయం కలుగుతుందని కాలనీవాసులు చెప్పడంతో ఏఈ, లైన్ మెన్ లతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ నాయకులు కత్తుల రాజ్ కుమార్, జయపాల్, రంజాన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ్ లైటింగ్ స్టూడియో ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్:నగరంలోని కోటి జాంబాగ్ ప్రాంతంలో ఎక్కడలేని అద్భుతమైన గృహాలంకరణ మహాదేవ్ లైటింగ్ స్టూడియో ఆరంభమైంది. ఈ ప్రీమియర్ షోరూమ్ లో వినూత్న లైటింగ్ టెక్నాలజీతో కళాత్మక హస్తకళను మిళితం చేసే సరసమైన ధరలకు అద్భుతమైన కలెక్షన్స్ అందుబాటులో తీసుకువచ్చామని నిర్వహకులు శ్యామ్ కర్నానీ, అభిషేక్ బజాజ్, అనికైత్ జహావర్, శుభమ్ మహేశ్వరి, హర్ష్ కర్నానీ తెలిపారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను చాటి. ఉత్తమ ర్యాంకులు సాధించడం జిల్లాకే గర్వకారణం

**బాల బాలికల ప్రగతికి కృషి చేసిన ., తల్లితండ్రులు, ప్రిన్సిపల్స్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర కృషి హర్షించదగ్గ విషయం కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన. బాల బాలికలకు అభినందన సన్మాన సభ కార్యక్రమం నిర్వహణ**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను చాటి. ఉత్తమ ర్యాంకులు సాధించడం జిల్లాకే గర్వకారణం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం నాడు మెదక్ పట్టణంలో హెచ్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన, విద్యార్థినీ విద్యార్థులకు అభినందన సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు సుమారు 400 మంది ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మంచి పొజిషన్లో నిలబడడం గర్వకారణం అని వివరించారు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా యంత్రాంగ తరపున శుభాకాంక్షలు తెలిపారు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల గుణాత్మక విద్య వల్లే ఇది సాధ్యపడిందని చెప్పారు విద్యార్థులకు పదో తరగతి ఓ తొలిమెట్టులాంటిది. వారి బంగారు భవిష్యత్‌కు దశ, దిశను నిర్దేశించేది పదో తరగతి. పదిలో మంచి ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట పడుతోంది. విద్యార్థుల జీవితంలో విలువైన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అంటే అనుకున్నంత సులువు కాదు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందించడం గర్వకారణం అని చెప్పారు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేశారని వివరించారు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఒక ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు సాగుతూ చదివించారన్నారు.ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకెళ్లి. రోజు వారీగా సబ్జెక్ట్ స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థుల సందేహాలను తీర్చి. ఎలా రాస్తే మార్కులు ఎక్కువగా వస్తాయి, ఎలా చదవాలి అనే టిప్స్‌ను వివరిస్తూ పరీక్షలకు సిద్ధం చేయడం వల్ల. వందశాతం ఉత్తీర్ణత, 10 జీపీఏ ఖచ్చితంగా సాధించారన్నారు.అయితే ఉన్నత విద్యలోకి ప్రవేశించేందుకు మాత్రం సాధారణ ఇంటర్మీడియట్ వైపు మొగ్గు చూపుతారు. ఎందుకంటే ఉన్నత విద్యారంగానికి ఇది 'గేట్ వే' లాంటిది. అన్నారు.విద్యార్థి అభిరుచి, సామర్థ్యం రెండింటినీ దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు కూడా ఏ గ్రూపులో చేరాలనే విషయమై అతడికి సలహా ఇవ్వాలన్నారు.విద్యకు వారధి లాంటి ఇంటర్మీడియట్‌లో గ్రూపును ఎంచుకోవడమే అత్యంత కీలకమైన అంశం. ఈ గ్రూపుమీదే మిగిలిన (ఉన్నత) విద్య అంతా ఆధారపడి ఉంటుందని. విద్యార్థి కెరీర్‌ను నిర్దేశించే కీలకమైన మలుపు ఈ కోర్సే. అని చెప్పారు. అందుకే మీ కెరీర్ గైడెన్స్ పై అవగాహన పెంపొందిస్తున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ తర్వాత ఎవరెవరు ఏ సబ్జెక్టు తీసుకొని ఏ రంగంలో రాణించగలుగుతారు విద్యార్థినీ విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు కొంతమంది ఇంజనీర్స్, డాక్టర్స్, టీచర్స్, ఐఏఎస్ చదువుతామని ముక్తకంఠంతో చెప్పడంతో వారందరినీ కలెక్టర్ అభినందించారు ఇదే వరవడి కొనసాగిస్తూ ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యసించాలని అన్నారు. అనంతరం 10/10 ,9.8 , 9.5 సాధించిన విద్యార్థులను మెమొంటో సర్టిఫికెట్లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. 10/10 ర్యాంకులు సాధించిన విద్యార్థులను మెమొంటోలు సర్టిఫికెట్లతో అభినందించిన జిల్లా కలెక్టర్ తదితరులు పి.సరస్వతి చెగుంట బాలికల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ , అక్షిత -చేగుంట మోడల్ స్కూల్, పావని చెగుంట మోడల్ స్కూల్ ,శ్రీవాణి హవేలీ ఘనపూర్, మహాత్మ జ్యోతి బాపులే స్కూల్ , శ్రీనిధి- హవేలీ ఘనపూర్ మహాత్మ జ్యోతి బాపులె స్కూల్, నందిని- రంగంపేట గ్రామం కూల్చరం మండలం ప్రభుత్వ పాఠశాల, శరణ్య-మెదక్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, జయశ్రీ -తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ,శిరీష- తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, కార్తీక తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ , సాత్విక శంకరంపేట్( ఆర్) మోడల్ స్కూల్,షేఖ్ అమిన -గోమరం గ్రామం శివంపేట్ మండలం ప్రభుత్వ పాఠశాల, కీర్తన -తూప్రాన్ మహాత్ర్మ జ్యోతి బ్యాపులే స్కూల్, స్నేహ-తూప్రాన్ మహాత్మ జ్యోతి బాపులె స్కూల్ , నందిని-వెల్దుర్తి మహాత్మ జ్యోతి భాపులే స్కూల్ ,మౌనిక -వెల్దుర్తి మహాత్మ జ్యోతి బాపులె స్కూల్ , వినయశ్రీ తూప్రాన్ ప్రభుత్వ బాలికల స్కూల్.









# ఘనంగా ఎమ్మెల్యే సతీమణి అనుపమ సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి సతీమణి అనుపమ సంజీవ రెడ్డి జన్మదిన వేడుకను కార్యకర్తలు నాయకులు నాయకురాలు ఘనంగా నిర్వహించారు అనంతరం అనుపమ సంజీవ రెడ్డి నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో పండ్లలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి అనుపమ సంజీవరెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించినా హాస్పిటల్ సిబ్బంది కార్యక్రమంలో కార్యకర్తలు నాయకురాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

**అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన,
– కలెక్టర్ రాహుల్ రాజ్**



కొల్చారం, సూర్య మేజర్ న్యూస్. మండల పరిధిలోని గ్రామాలలో గురువారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్ళలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం పోతన శెట్టిపల్లిచౌరస్తా, సంగాయిపేట్ ప్రభుత్వ ప్రాథమిక. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేయాల్సిన మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూళ్ళలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు ఎన్ని స్కూళ్ళలో పనులు మొదలు పెట్టారు? ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎంపికైన 562 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటి వరకు అభివృద్ధి పనులు ప్రారంభమై 60% పనులు పూర్తయినాయని, డీఈఓ కలెక్టర్కు వివరించగా మిగతా పనులు వారంలో పూర్తి చేసి పెయింటింగ్ సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పనుల పురోగతిపై సమీక్షించి త్వరితంగా పూర్తయ్యేలా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం, ఏ ఈ మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు,



# తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాలువా కప్పి సన్మానించి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి వారి సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు కేటాయించాలని మంత్రికి సూచించినట్టు ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి తెలిపారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొల్లారంలో అక్రమ నిర్మాణాల షెడ్లపై కలెక్టరేట్లో ఫిర్యాదు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో 132 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాల షెడ్లపై కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తిరుపతి రెడ్డి తెలిపారు.

# త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం ఈ నెలాఖరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం రైతుల అధైర్య పడొద్దు అండగా ఉంటంస్థానిక పాపన్నపేట మండలంలోని కొడపాక గ్రామనీ లో దాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొలుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని, ధాన్యం చివరి గింజ వరకు కొంటామని, . జిల్లాలో ధాన్యం సేకరణ ఈనెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించామని, అదనపు వాహనాలలో లోడింగ్ నడుస్తుందన్నారు. దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏకరూప దుస్తులు త్వరగా సిద్ధం చేయాలి



బెజ్జంకి,సూర్య న్యూస్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసే ఏకరూప దుస్తులను త్వరగా కుట్టి ఇవ్వాలని సిద్దిపేట డీఆర్ డివో జయదేవ్ ఆర్య ఆదేశించారు.గురువారం మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫామ్ లు కుడుతున్న కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఆర్ డివో జయదేవ్ ఆర్య మాట్లాడుతూ మండల పరిధిలోని 34 పాఠశాలలు ఉండగా 2186 మంది విద్యార్థులు ఉండగా ప్రతి విద్యార్థికి రెండు జతలు చొప్పున 4372 యూనిఫామ్స్ అందించేందుకు 8 కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేయగా వారికి అవసరమయ్యే మెటీరియల్ అందించినట్లు తెలిపారు.పాఠశాలల ప్రారంభం నాటికి యూనిఫామ్స్ సిద్ధంగా ఉంచేందుకు ఐకేపీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.సూపరింటెండెంట్ అంజయ్య,ఏపీఎం నర్సయ్య, సీసీ సారయ్య పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి ఉంటాయి

## –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





కొల్చారం, సూర్య మేజర్ న్యూస్ : మండలం లోని వరిగుంతం లో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వరిగుంతం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు.గత ఖరీఫ్ లో 2023-24 సీజన్లో 16,994.80 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 389 రైతులకు 3.74 కోట్లు చెల్లించడం జరిగిందని,ఈ యాసంగి 2023 24 లో ఇప్పటివరకు 380 మంది రైతుల నుండి 17,158 గంటల దాన్యం కొనుగోలు చేశారని , ఇంకా సుమారుగా 4000 కింటల ధాన్యమును కొనుగోలు చేసి ఒక వారంలో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరి ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,34,5,66 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం కొనుగోలు కేంద్రాల్లో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,27,707.800 లా మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 52,575 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ 367.23 కోట్లు చెల్లించడం జరిగింది.123 కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పూర్తయింది అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సబ్జెక్టు వ్యక్తం చేశారు జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా ప్రతిఘటన కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని 34 బాయిల్డ్ బిల్లులు 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు 10,000 ల మెట్రిక్ టన్నుల, మహబూబ్నగర్ జిల్లాకు 40 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 600కు పైగా లారీలు అందుబాటులో ఉన్నామన్నారు. ఇవి కాకుండా అగరముగా 150 లారీల వరకు తెప్పించడం జరుగుతుందన్నారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అకాల వర్షాలకు రైతులు కంగారు పడొద్దని ప్రతి రైతు పండించిన ప్రతి దాన్యం చివరి గింజలను కొనుగోలు పూర్తి చేస్తామని ,ప్రతి సెంటర్ ధాన్యం చివరి గింజ కొనే వరకు కొనుగోలు చేసే వరకు పనిచేస్తుందని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు , సంబంధిత ధాన్యం కొలుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ జోన్లో అక్రమ రోడ్డు మార్గం తొలగింపు

## స్థానికుల ఫిర్యాదులపై స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్రిచ్ పార్క్ జోన్ లో అక్రమంగా రోడ్డు వేశారని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా గురువారం జులిపించారు.టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సర్వేనెంబర్ 81, 84 లోని ఇండస్ట్రియల్ ఎన్రిచ్ పార్క్ లో వేసిన అక్రమ రోడ్డు మార్గాన్ని జెసిబి సహాయంతో క్రాంచ్ కోట్టి ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా రోడ్డు మార్గం ఇతర నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానికులు మున్సిపల్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..



బెజ్జంకి,సూర్యన్యూస్: కోహెడ మండలంలోని శనిగరం 132/33 సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనుల దృష్ట్యా శుక్రవారం మండల పరిధిలోని బెజ్జంకి, బేగంపేట,కల్లేపల్లి,రేగులపల్లి, గుగ్గిల్ల,తోటపల్లి,వడ్లూర్, దాచారం,గూడెం గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏడీఈ మాణిక్యాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో సూపర్వైజర్ల పాత్ర కీలకం

## జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్ర వాల్








సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల నాలుగు నియోజకవర్గాల సంబంధించి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లకు మొదటి విడతా శిక్షణ తరగతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించారు.

జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలు మెదక్ పార్లమెంటు పరిధిలోకి గల కౌంటింగ్ కేంద్రం నర్సాపూర్ బివిఆర్ ఐటి కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం, హుస్నాబాద్ నా నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ సూపర్వైజర్లు 79 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లను 80 మంది మొత్తం 159 మందిని నియమించినట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా మాస్టర్ ట్రైనర్ అధికారి అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... లోకసభ పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించినందుకు అందరినీ అభినందించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం కౌంటింగ్ సెంటర్లలో కౌంటర్లవారీగా ప్రతి సూపర్వైజర్ మిషన్లలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా నియోజకవర్గ ఏఆర్ఓ ను మాత్రమే సంపాదించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో నిర్వహణలో సూపర్వైజర్ల పాత్ర కీలకం ఇందుకోసం కౌంటింగ్ పక్రియ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సైతం ఎటువంటి పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, జిల్లా ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ (డిపిఓ) దేవకీదేవి మరియు జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు చిటుక వ్యాధి నివారణకు టీకాలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో జీవాలకు చిటిక వ్యాధులు శోకకుండా చిటిక వ్యాధి నివారణ టీకాలు గొర్రెలకు మేకలకు వేసినట్లు గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిటుక వ్యాధి నివారణ టీకాలు వేయడం వలన జీవాలు వ్యాధి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఈ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. గొర్ల కాపర్లు ప్రతి ఒక్కరు ఈ చిటుక వ్యాధి టీకాలను చదివినియోగం చేసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో గొర్రెలు 1625 మేకలు 482 జీవాలకు ఈ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో పరువయ్య, వి ఏ నవీన్, ఓఎస్ రాజు, గొర్రెల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న భూమి చదును పనులను అమ్మ ఆదర్శ పాఠశాల పనులను గురువారం ఎంపీడీవో రామ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న భూమి చదును చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న కరెంటు పనులు గదులలో ఫ్లోరింగ్ పనులను పరిశీలించి పనులు పూర్తిస్థాయిలో ఈనెల చివరి కల్లా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో నర్సరీని పరిశీలించి వచ్చే హరితహారం నాటికి పెంచిన ప్రతి మొక్క నాటడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలు ఆసక్తి చూపుతున్న మొక్కలను మాత్రమే నర్సరీలో పెంచాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినుద్దీన్, టి ఏ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కిమ్స్ విద్యాసంఘాల

## – వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు



కోహెడ మండల కేంద్రంలో కిమ్స్ విద్యా సంఘాల చైర్మన్ డాక్టర్ పి ఆర్ ఆర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విన్నర్ ప్రైజ్ మనీ 30,000, రన్నర్ ప్రైజ్ మనీ 20,000, వీటితోపాటు విన్నర్ ట్రోఫీ,రన్న ట్రోపీ,మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ క్రికెట్ టోర్నమెంట్కు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ విద్యసంఘాల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు హాజరై బస్వాపూర్,కుందనానిపల్లె జట్లకు టాస్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు తాజా మాజీ ఉపసర్పంచ్ యాద అశోక్ బైరినేని సుకుమార్ రావు మాజీ వార్డు సభ్యులు కందాల వెంకటేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్ మైపాల్ రెడ్డి గడ్డ మహేష్ ఆర్గనైజర్లు తాడ మహేష్ బండ రాజమౌళి జాలిగం బాలరాజు లింగం యాద చిన్న అశోక్ ఉపేందర్ శరత్ శేఖర్ అనిల్ క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కిమ్స్ విద్యాసంఘాల

– వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు

కోహెడ మండల కేంద్రంలో కిమ్స్ విద్యా సంఘాల చైర్మన్ డాక్టర్ పి ఆర్ ఆర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విన్నర్ ప్రైజ్ మనీ 30,000, రన్నర్ ప్రైజ్ మనీ 20,000, వీటితోపాటు విన్నర్ ట్రోఫీ,రన్న ట్రోపీ,మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ క్రికెట్ టోర్నమెంట్కు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ విద్యసంఘాల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు హాజరై బస్వాపూర్,కుందనానిపల్లె జట్లకు టాస్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు తాజా మాజీ ఉపసర్పంచ్ యాద అశోక్ బైరినేని సుకుమార్ రావు మాజీ వార్డు సభ్యులు కందాల వెంకటేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్ మైపాల్ రెడ్డి గడ్డ మహేష్ ఆర్గనైజర్లు తాడ మహేష్ బండ రాజమౌళి జాలిగం బాలరాజు లింగం యాద చిన్న అశోక్ ఉపేందర్ శరత్ శేఖర్ అనిల్ క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.

# చిన్నారెడ్డిని కలిసిన కాంగ్రెస్ బహిష్కృత నేత అశోక్



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డిని భూంపల్లి మండల కాంగ్రెస్ బహిష్కృత నేత గజ బింకర్ అశోక్ హైదరాబాదులోని ప్రగతి భవన్ లో గురువారం కలిశారు ఈ సందర్భంగా బహిష్కృత నేత గజ బింకర్ అశోక్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా పార్టీలో అంకిత భావంతో పని చేశానని, మండలంలో అనేక సేవా కార్యక్రమాలు ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కోసం కృషి చేసిన తప్ప ఇతర పార్టీలకు పని చేయలేదని స్థానిక నేతలు తనపై నిరాధారణ ఆరోపణలు చేసిన విషయం పై టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డికి వివరించినట్లు తెలిపారు దీనిపై చిన్నారెడ్డి స్పందిస్తూ ఈ సమస్య తన దృష్టికి రాలేదని దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు

# జర్నలిస్ట్ రమేష్ జన్మదిన వేడుకలు



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు జర్నలిస్ట్ రమేష్ జన్మదిన వేడుకలు పటాన్ చెరు జర్నలిస్టు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులందరికీ నా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని నా జర్నలిస్టు మిత్రులు నా వెన్నంటూ ఉండి అన్ని రకాల నాకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో సీనియర్ జర్నలిస్టులో రామారావు, సులేమాన్, సుదర్శన్ రెడ్డి, సురేందర్, మాజీద్, రాజు, శ్రీనివాస్, నరసింహ చారి, తదితరులు ఈ జన్మ దిన వేడుకలు పాల్గొన్నారు.

# ప్రపంచ చెఫ్స్ కాంగ్రెస్‌కు భారత్ నాయకత్వం

- తొలి ప్రస్థానం సింగపూర్ కాంగ్రెస్‌తో.. - ఐఎఫ్సీఏ ప్రధాన కార్యదర్శి చెఫ్ విజయ భాస్కరన్
- ఘనంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఐదో వార్షికోత్సవం - 'నీరు, ఆహార వినియోగం'పై చర్చ






హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ చెఫ్స్ కాంగ్రెసుకు భారత్ నాయకత్వం వహించనుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎఫ్సీఏ ప్రధాన కార్యదర్శి చెఫ్ విజయ భాస్కరన్ తెలిపారు. తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఐదో వార్షికోత్సవాన్ని హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చెఫ్ కాంగ్రెస్ సింగపూర్‌లో జరగబోతుందన్నారు. ప్రపంచ చెఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక ఈ సమావేశంలో ఉంటుందన్నారు. ప్రపంచంలోని చాలా దేశాల మద్దతుతో చెఫ్ ఎంఎస్ గిల్ నామినేట్ చేయబడతారని చెప్పారు. అధ్యక్ష పదవికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖ, ట్రేడ్ ప్రమోషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే మద్దతు ఇస్తున్నాయన్నారు. తదుపరి జాతీయ మహాసభలు హైదరాబాద్ వేదికగా జరగనున్నాయని చెప్పారు. స్టాండర్డైజేషన్ తీసుకురావడానికి వివిధ సంస్థలతో మాట్లాడుతున్నామన్నారు. ఇటీవల అక్షయపాత్రకు చెఫ్‌లను పంపామన్నారు. పరిశుభ్రత, ఆహార భద్రతపై అవగాహన కల్పించామన్నారు. హైదరాబాద్, బెంగుళూరుతో పాటు అక్షయపాత్ర కార్యకలాపాలు ఉన్న ఇతర నగరాలలో ఇటువంటి శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ వృత్తిలోకి యువకులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి ఈ వృత్తిని ఆకర్షణీయంగా మార్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ %డ% ఎఫ్డీఐ, ఆక్స్‌ఫర్డ్ విజిటింగ్ ఫెలో, సీయూహెచ్కే అంబాసిడర్, బీ స్కూల్ గెస్ట్ లెక్చరర్ రామచందర్ పూడిపెద్ది మాట్లాడుతూ ఐదు నక్షత్రాల హోటళ్లను అవసరమైన రంగంగా గుర్తించామన్నారు. ఇది చాలా సహజంగా అనిపించవచ్చని, కానీ హైదరాబాద్‌ను ప్రపంచ నగరంగా మార్చేందుకు ఇది చాలా అవసరమన్నారు. మౌలిక సదుపాయాలు, విమానాశ్రయం, రోడ్లు ఉండాలని అర్థం చేసుకున్నామని తెలిపారు. హోటల్‌లో బస, అతిథికి అందించే సేవలు.. ఆయన పెట్టుబడి లక్ష్యాలను కొనసాగించడానికి నగరాన్ని ఎలా అంచనా వేస్తాడో నిర్ణయిస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఆ విధంగా పెట్టుబడిదారులను సానుకూలంగా ప్రభావితం చేయగల బాధ్యత, శక్తికి కలిగి ఉండాలన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ చెఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెఫ్ ధర్మేంద్ర లంబా మాట్లాడుతూ పాక ప్రపంచంలో చెఫ్‌లు పాత్ర ఎనలేనిదన్నారు. ఇండస్ట్రీ దిగ్గజాలు, చెఫ్‌లు, స్టూడెంట్స్ అందరినీ ఒకే పైకప్పు కింద చూడటం ఆనందంగా ఉందన్నారు. ఈ సమయంలో దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు 'నీటి సంక్షోభం' అన్నారు. నీటిపై ఆధారపడిన సంస్థగా దీనిని పేర్కొనవచ్చన్నారు. ఇదే సమయంలో ఆహారాన్ని పొదుపు చేయడంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఆహారాన్ని వృధా చేయరాదన్నారు. చెఫ్‌లు తెర వెనుక అవిశ్రాంతంగా పని చేస్తారన్నారు. వృత్తికి పర్యాయపదంగా చెప్పొచ్చన్నారు. ఈ కార్యక్రమానికి గోవా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ల విద్యార్థులు, పాకశాస్త్ర నిపుణులు, గృహిణులు, ప్రఖ్యాత చెఫ్‌లు హాజరయ్యారు. చెఫ్‌లు వివిధ అంశాలపై చర్చించారు. వంటగది దాటి వంట చేయడంపై అమిత్ వశిష్ట్, హాస్పిటాలిటీ పరిశ్రమలో ఆహారం, నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి స్థిరమైన విధానాలపై అమీ మరాఠే ఆధ్వర్యంలో ప్యానల్ చర్చలు జరిగాయి.

# స్పెషాలిటీ ఫ్యాషన్ బ్రాండ్ బిగ్ హాలో మెగా హైదరాబాద్ స్ప్లాష్

## నాలుగు కొత్త రిటైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌లను ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్లస్-సైజ్ వ్యక్తుల కోసం ప్రత్యేక ఫ్యాషన్ బ్రాండ్ బిగ్ హాలో గురువారం హైదరాబాద్‌లో నాలుగు కొత్త స్టోర్‌లను ప్రారంభించడంతో రిటైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. కూకట్‌పల్లి, ఉప్పర్‌పల్లి, మియాపూర్, పంజాగుట్ట పరిసరాల్లోని బిగ్ హాలో స్టోర్‌లు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో నివసించే ప్లస్-సైజ్ పురుషులు, మహిళల కోసం స్టైలిష్, హై-క్వాలిటీ ఫ్యాషన్ దుస్తులు, ఉపకరణాలను అందిస్తాయి. హైదరాబాద్ స్టోర్‌లు 'అనుభవ దుకాణాలు'గా రూపొందించబడ్డాయి. డ్యాన్స్ మానెక్విన్‌తో కూడిన శక్తివంతమైన ఇంటీరియర్‌లు, అద్భుతమైన, ఆకర్షణీయమైన కస్టమర్ సేవను కలిగి ఉన్నాయి, ఇవి బ్రాండ్ యొక్క ఉత్సాహభరితమైన, సంతోషకరమైన స్ఫూర్తిని సూచిస్తాయి. బిగ్ హాలో తమ రిటైల్ షాపింగ్ అనుభవాన్ని పెంపొందిస్తూ, తమ కస్టమర్‌లు సౌకర్యవంతంగా కూర్చుని షాపింగ్ చేయడానికి ప్రత్యేకమైన లాంజ్‌ను అందించిన భారతదేశంలో మొట్టమొదటి బ్రాండ్. ఈ ప్రారంభంతో, బిగ్ హాలో బెంగళూరు, చెన్నై, విజయవాడ మరియు హైదరాబాద్‌లో విస్తరించి ఉన్న తన ఫిజికల్ రిటైల్ స్టోర్‌ల మొత్తం సంఖ్యను 11కి పెంచింది. బ్రాండ్ ఇ-కామర్స్ స్టోర్‌ను కూడా నడుపుతోంది మరియు ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి హైదరాబాద్‌లో ఎనిమిది అదనపు స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. బిగ్ హాలో త్వరలో తెలంగాణతో పాటు ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో మరిన్ని స్టోర్లను విస్తరింపజేస్తుందని ప్రసాద్ తెలిపారు. భారతదేశం అంతటా ప్లస్-సైజ్ ఫ్యాషన్ కోసం గో-టు డెస్టినేషన్‌గా మేము బిగ్ హాలోను ఏర్పాటు చేస్తున్నాము.



బ్రాండ్ స్టైలిష్, హై-క్వాలిటీ దుస్తులను అందిస్తుంది, ఇవి ప్రత్యేకమైన వక్రతలు, ప్లస్-సైజ్ బాడీల ఆకృతికి సరిపోయేలా అద్భుతంగా రూపొందించబడ్డాయన్నారాయన. హైదరాబాద్‌లోని బిగ్ హాలో స్టోర్‌లు ఇక్కడ ఉన్నాయి: కూకట్‌పల్లిలో వాసవి శ్రీశ్రీ సంతకం, మంత్ర మాల్, ఉప్పర్‌పల్లి, జీఎస్‌ఎం మాల్, మియాపూర్, ఉమా ప్లాజా, నాగార్జున సర్కిల్, పంజాగుట్టభారతీయ ప్లస్-సైజ్ ఫ్యాషన్ దుస్తుల మార్కెట్, ?88,000 కోట్లతో అంచనా వేయబడింది. మొత్తం ఫ్యాషన్ మార్కెట్‌లో 12% వాటా ఉంది. ఇందులో, వ్యవస్థీకృత మార్కెట్ వాటా 33% లేదా దాదాపు ?29,000 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ మార్కెట్ తదుపరి ఐదేళ్లలో 25% %జూా+=% వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది. బిగ్ హాలో గురించిబిగ్ హాలో అనేది ప్రత్యేకమైన రిటైల్ బ్రాండ్, ఇది స్టైలిష్, అధిక-నాణ్యత గల వస్త్రాలను అందిస్తుంది.

# సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్. ఇఎమ్ సి లిమిటెడ్ కొనుగోలును అమలు చేస్తుంది

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ఒక వన్ స్టాప్ ఇంజనీరింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ ప్రొవైడర్. కంపెనీ రైల్వే మరియు పవర్ రంగాలకు టర్న్‌కీ ఈ.పి.సి సేవలను అందించడంలో నిమగ్నమై ఉంది మరియు టెలికాం టవర్లు, మోనోపోల్స్ మరియు ఇతర భారీ ఉక్కు నిర్మాణాల రూపకల్పన మరియు తయారీలో కూడా నిమగ్నమై ఉంది. ఇఎమ్ సి లిమిటెడ్ కొనుగోలును "ఎక్కడ ఉందో అలాగే ఉంది", "ఉన్నట్లుగా ఉంది," "ఏదైనా ఉంది" మరియు "నో రికోర్స్" ప్రాతిపదికన కొనసాగే ఆందోళనగా అమలు చేసినట్లు కంపెనీ ప్రకటించింది. లిక్విడేటర్ జారీ చేసిన ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రంలో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా ఈ సముపార్జన అమలు చేయబడింది. విక్రయం పూర్తయినట్లు నిర్ధారిస్తూ సలాసర్‌కు అనుకూలంగా లిక్విడేటర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడింది. అంతకుముందు, సలాసర్ బ్యాలెన్స్ మొత్తం చెల్లింపును సమర్థవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఇఎమ్ సి లిమిటెడ్ కొనుగోలు కోసం 1,680 మిలియన్ (గతంలో ఎలక్ట్రికల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ అని పిలుస్తారు). మార్కెట్ ఉనికిని మరియు సామర్థ్యాలను విస్తరిస్తున్న సలాసర్ యొక్క నిరంతర అన్వేషణలో ఇది కీలకమైన క్షణాన్ని ప్రదర్శిస్తుంది. పై స్థితిపై వ్యాఖ్యానిస్తూ, సలాసర్ యొక్క మేనేజ్‌మెంట్ బృందం, "మా వ్యూహాత్మక విస్తరణ ప్రయాణంలో ఒక స్మారక మైలురాయిని సూచిస్తూ, ఇఎమ్ సి లిమిటెడ్ కొనుగోలు కోసం చెల్లింపును సకాలంలో పూర్తి చేసినట్లు ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. పూర్తి మొత్తాన్ని త్వరితగతిన పరిష్కరించగల మా సామర్థ్యం మా ప్రణాళికలను ఖచ్చితత్వంతో మరియు చురుకుదనంతో అమలు చేయడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.

# యూరో ఏరియాలో ఆర్థిక ప్రతిస్పందన తక్కువ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: యూరో ఏరియాలో ఆర్థిక ప్రతిస్పందన తక్కువ ఉంటుందని బంధన్ ఏఎంసీ ఫిక్స్‌డ్ ఇన్కమ్, ఎకనామిస్ట్ శ్రీజిత్ బాలసుబ్రమణియన్ తెలిపారు. కూటమిలో విభేదాలు, సవాళ్లు ఉన్నప్పటికీ, ఇంధన ధరల పెరుగుదల నుంచి వినియోగదారులను బఫర్ చేయడంలో ఇది ఎక్కువగా ఉందన్నారు. మహమ్మారి సమయంలో అమెరికా అనుభవం మనకు భారీ ఆర్థిక ఉద్దీపనలను నేర్పిందన్నారు. ఆ తర్వాత ఏకీకరణ లేకపోవడం వల్ల బలమైన వినియోగదారుల పొదుపులు, డిమాండ్, ట్రెండ్‌కు మించిన వృద్ధిని సృష్టించిందని తెలిపారు. యూరో ఏరియా (ఈఏ)లో ఇది జరగదన్నారు. క్రెడిట్ సంస్థలకు షరతులతో కూడిన దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ అందించే మరిన్ని టార్గెటెడ్ లాంగ్-టర్మ్ రీఫైనాన్సింగ్ ఆపరేషన్స్ (టీఎల్టీఆర్‌ఓలు) ఉపయోగించి ద్రవ్య విధాన ప్రతిస్పందన కూడా భిన్నంగా ఉందన్నారు. రీపేమెంట్‌ల సహాయంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ)కి బ్యాలెన్స్ షీట్ రివర్సల్ కూడా వేగంగా ఉందని తెలిపారు. ఫెడ్ గరిష్ట స్థాయి 17 నుంచి 28 శాతం తగ్గిందన్నారు. ఈ వ్యత్యాసం ఐరోపాలో తక్కువ వృద్ధికి దోహదపడిందని పేర్కొన్నారు. ఈఏలో వేరియబుల్ రేట్ లోన్‌లలో ఎక్కువ వాటా ఇవ్వబడినందున మానిటరీ పాలసీ ట్రాన్స్‌మిషన్ కూడా ఎక్కువగా ఉండవచ్చని తెలిపారు. ఈఏ జీడీపీ తయారీపై ఎక్కువ ఆధారపడిందన్నారు. హెచ్1 2023లో 0.1 శాతం తర్వాత మార్చి త్రైమాసికంలో 0.4 శాతం వై/వై వృద్ధి చెందిందన్నారు. బ్యాంక్ క్రెడిట్ డైనమిక్స్ బలహీనంగా ఉన్నాయన్నారు. డిమాండ్ తగ్గిందని, ప్రమాణాలు కఠినతరం చేయబడ్డాయని తెలిపారు. పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి ప్రతికూలంగా ఉందన్నారు. తయారీ పీఎంఐ దాదాపు రెండు సంవత్సరాలుగా సంకోచ జోన్‌లో ఉందని పేర్కొన్నారు. గత మూడు నెలల్లో నియంత్రించబడిందని, అయినప్పటికీ, సేవల పీఎంఐ ఇటీవల పుంజుకుందన్నారు. రిటైల్ విక్రయాల పరిమాణం వృద్ధి మెరుగుపడిందని తెలిపారు. వినియోగదారుల విశ్వాసం పెరిగిందన్నారు. ఈసీబీ క్రమంగా రికవరీని చూస్తుందన్నారు. 2024లో 0.6 శాతం నుంచి 2025లో 1.5 శాతం నిజమైన జీడీపీ వృద్ధితో ప్రమాదం తగ్గుముఖం పట్టిందని వివరించారు. ఈఏ ద్రవ్యోల్బణం అక్టోబర్ 2022లో 10.6 శాతానికి చేరుకుందన్నారు. ఎందుకంటే, వస్తువుల ద్రవ్యోల్బణం యూఎస్లో (బలమైన శక్తి ధరల డైనమిక్స్‌ని బట్టి) తర్వాత, అధిక స్థాయికి చేరుకుందన్నారు. ఆ తర్వాత బాగా తగ్గిందని, ఇప్పుడు యూఎస్లో దగ్గరగా ఉందన్నారు. సేవల ద్రవ్యోల్బణం కూడా తర్వాత గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. యూఎస్ వర్సెస్ తక్కువగా ఉందని, అయినప్పటికీ ఈఏ ప్రీ-పాండమిక్ వృద్ధి కంటే ఇంకా ఎక్కువ అన్నారు. ప్రధాన ద్రవ్యోల్బణం ఇప్పుడు 2.4 శాతం (ఏప్రిల్‌లో యూఎస్లో 3.4 శాతం), యూఎస్లో ప్రధాన ద్రవ్యోల్బణం 2.7 శాతం వర్సెస్ 3.6 శాతం అన్నారు. ఫ్రాన్స్, జర్మనీలలో ద్రవ్యోల్బణం 2.5 శాతం కంటే తక్కువగా ఉందన్నారు. ఇటలీలో ది1 శాతం ఉందన్నారు. లేబర్ మార్కెట్‌లో నిరుద్యోగిత రేటు మహమ్మారి ముందు ఉన్న స్థాయి కంటే బాగా పడిపోయిందన్నారు. ఉద్యోగ ఖాళీలు మధ్యస్తంగా ఉన్నాయన్నారు. 2023 క్యూ4లో ఎక్కువ శ్రమతో కూడిన సేవల రంగానికి దగ్గరి సంబంధం ఉన్న వేతన వృద్ధి ఊహించిన దాని కంటే తక్కువగా ఉందన్నారు. ఈసీబీ ఇది సరళంగా కాకపోయినా, 2025 మధ్యకాలంలో ద్రవ్యోల్బణం 2 శాతానికి తగ్గుతుందని అంచనా వేస్తుందన్నారు.

## అల్వలో బ్లీచింగ్ పౌడర్ నీటిలో కలుపుకొని త్రాగి వ్యక్తి మృతి

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో ఓ వ్యక్తి మద్యం మత్తులో ఎక్కువ మోతాదులో బ్లీచింగ్ పౌడర్ త్రాగే నీటిలో కలుపుకొని త్రాగి మృతి చెందిన సంఘటన ఆల్వాల్ పి. ఎస్. పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలోని సాయి నగర్ లో నివాసం ఉంటున్న రానా ప్రతాప్ (35 ), సాఫ్ట్వేర్ సంస్థలో ఉద్యోగం చేసేవాడు. మధ్యాహానికి బానిసైన అతను ఉద్యోగం మానే శాడు, ఈ క్రమంలో మద్యం ట్రాగిన మత్తులో ఇంటికి వచ్చిన అతను, మత్తులో ఉండి త్రాగే మంచినీటిలో బ్లీచింగ్ పౌడర్ మోతాదుకు మించి కలుపుకొని త్రాగడం తో మృతి చెందినట్లు తెలిపారు.



బంజారాహిల్స్, మేజర్ న్యూస్ :దాదాపు 8సంవత్సరాల క్రితం రోడ్ %అశీ% 5/1దోబీఘాట్ దగ్గర నిరుపేద యువకులకు వ్యాయామశాలకు కేటాయించినా స్థలంలో అక్రమ కట్టడాలు వెలిసిన విషయాన్ని తెలుసుకొని మండల రెవిన్యూ అధికారులు మరియు %స్త్రప్త్రఎఓ% టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సందర్శించి పరిస్థితినీ సమీక్షించి వ్యాయామశాల స్థలంలో కచ్చితంగా వ్యాయామశాల నిర్మాణం జరుపుకోవచ్చని వ్యాయామశాల లబ్ధిదారులకు భరోసా కల్పించడం జరిగింది అలాగే అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# హైకోర్టు తీర్పు ప్రకారం తహసీల్దార్ భూమి అప్పగించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కబ్జాదారుల నుండి హైకోర్టు తీర్పు ప్రకారం తహసిల్దార్ తనకు చెందిన వక్ఫ్ బోర్డు భూమిని అప్పగించాలని బాధితుడు హబీబ్ అహ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. గురువారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాది ఖాజా అర్హ న్ అహమ్మద్ తో కలిసి వారు మాట్లాడారు... 2003 జూలై నెలలో వక్ఫ్ బోర్డ్ నుండి మహబూబ్నగర్ జిల్లాలోని అప్పనపల్లి గ్రామంలో ఉన్న 10 ఎకరాల 18 గుంటల భూమిని ఒక సంవత్సరం నిమిత్తం వేలంలో పొందానని అన్నారు. ఈ భూమిలో తాను కోల్డ్ స్టోరేజ్, సేంద్రియ కూరగాయలు మరియు పాలీహౌస్ నిర్మాణాల నిమిత్తం ఏర్పాట్లు చేసుకుంటున్నానని తెలిపారు. ఈ తరుణంలో స్థానికంగా ఉంటున్న సంజీవ్ ముదిరాజ్, శ్రీశైలం అనే వ్యక్తులు తన పనులను అడ్డగించి, భూమిని వారు ఆక్రమించారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో, వక్ఫ్ బోర్డ్, జిల్లా కలెక్టర్, తహసిల్దార్ లకు ఫిర్యాదు చేశానని చెప్పారు. అయినా తమకున్న రాజకీయ పలుకుబడుతో తనను భయభ్రాంతులకు గురి చేస్తూ భూమి తమదని హెచ్చరించారని అన్నారు. దీంతో తాను హైకోర్టును ఆశ్రయించగా స్థానిక తహసిల్దార్ ను తనకు రక్షణ కల్పిస్తూ, భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆధారాలతో వెల్లడించారు. కానీ తహసిల్దార్ ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా కబ్జాదారులకే వత్తాసు పలుకుతూ తనకు అన్యాయం చేస్తున్నాడని వాపోయారు. కనుక ఇప్పటికైనా హైకోర్టు ఉత్తర్వులను తహసిల్దార్ అమలుపరిచి తనకు చెందిన భూమిని అప్పగించి, కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే చట్టరీత్యా తహసిల్దార్ శిక్షకు గురిగావలసిన అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ భూమిపై సిబిఐ ఎంక్వయిరీ జరిపి నిజనిర్ధారణ చేయాలని హబీబ్ అహ్మద్ ఖాన్ కోరారు.

# ప్రత్యంగిరా దేవి సన్నిధిలో చలనచిత్ర దర్శకులు, జబర్దస్త్ ఫేం వేణు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :ఆర్కే పురం లోని కుర్తాళం పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారిని "బలగం " సినిమా దర్శకులు, జబర్దస్త్ ఫేమ్ వేణు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వేణు మాట్లాడుతూ ప్రత్యంగిరా అమ్మవారు చాలా శక్తి దేవతని , అమ్మవారి మహిమలు ప్రపంచమంతటా వ్యాప్తి చెందాయని తెలిపారు. ఎండు మిరపకాయలతో జరుగు హెూమం చాలా మహిమ కలదని తెలిపారు. కుర్తాళం పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ సిద్దేశ్వరానంద భారతిమహాస్వామి వారు ప్రత్యంగిరా సాధన, వారాహి సాధన , కాళీ సాధన ,కాలభైరవ సాధన, దశమహావిద్య సాధనలను ప్రపంచవ్యాప్తంగా భక్తులకి తెలియజేస్తున్నారని తెలిపారు.ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ సువర్ణ లత దంపతులు వారికి అమ్మవారి జ్ఞాపికను ప్రసాదమును అంద చేశారు. కార్యక్రమములో విఠల్ చర్మ, అరుణ , సాయి



కుమార్ శర్మ, బనగిరి నాగరాజు, హేమంత్, శ్రీపతి, రామశర్మ పాల్గొన్నారు..

# తెలంగాణలో 'స్మార్ట్ కార్డుల' భద్రతపై ఆందోళన

**- నాసిరకం చైనీస్ చిప్లతో జాతీయ భద్రతకు ముప్పు**

**- రాహత్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి - తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణాలో సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డుల భద్రత ప్రమాదంలో ఉందని రాహత్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి ఆందోళన వ్యక్తం చేశారు. కలర్ప్లాస్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డులపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాహత్ కు పేరు లేని విజిల్ బ్లోయర్స్ లేఖ, మే 8వ తేదీ నాటి ఈమెయిల్ కాపీ ఆధారంగా తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమాజిగూడలోని హెూటల్ మెర్క్యురీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కార్డ్ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఫర్ ట్రాన్స్పోర్ట్ అప్లికేషన్స్ (ఎస్సీఓఎస్టీఏ) ప్రమాణాలకు అనుగుణంగా ఉందని ధృవీకరించడానికి, స్మార్ట్ కార్డ్ బ్యాచ్లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్డులు సరఫరా చేస్తున్న విక్రేతపై జరిమానా విధించాలన్నారు. బ్లాక్ లిస్టో పెట్టడంతో పాటు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలను నివారించడానికి వ్యవస్థాగత మార్పులు చేయాలన్నారు. పౌరుల డేటాను సురక్షితంగా భద్రపరచాలన్నారు. జాతీయ భద్రతకు భరోసా ఇస్తూ కఠినమైన నియంత్రణ, పర్యవేక్షణ తప్పనిసరన్నారు. ప్రభుత్వ ఒప్పందాలు, సరఫరా గొలుసులో విధాన రూపకల్పన చేయాలన్నారు. ఈ స్మార్ట్ కార్డుల విషయంలో నిబంధనలను నిర్ణయించడంలో పరిశోధనలు, తదుపరి చర్యలకు ఉపక్రమించాలన్నారు. రవాణా శాఖ ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు వేగవంతమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని తెలిపారు. పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే, ప్రజా సంక్షేమం దృష్ట్యా న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు చెప్పారు.

డాక్టర్ సోయి అందుకున్న విజిల్ బ్లోయర్స్ లేఖలోని కొన్ని అంశాలు క్రింద ఇవ్వబడ్డాయి..

డేటా భద్రత, గోప్యత.. ప్రత్యేకించి ప్రభుత్వ ప్రాజెక్టులలో రాజీపడే కార్యకలాపాలలో నిమగ్నమై ఉండవచ్చని నా దృష్టికి వచ్చింది. టెండర్ స్పెసిఫికేషన్లను ఉల్లంఘిస్తూ నాసిరకం చైనీస్ పరికరాలు ఉపయోగించడంపై ఆరోపణలు ఉన్నాయి.

# క్లీన్ అండ్ క్లీయర్ పింపుల్ హి తో హై అనే కేంపెయిన్తో ఉత్సాహం

**మెరుగైన క్లీన్ అండ్ క్లీయర్ ఫోమింగ్ ఫేస్ వాష్తో 1 వారంలో మొటిమలు దూరం**

హైదరబాద్, మేజర్ న్యూస్: చర్మం యొక్క ఆత్మవిశ్వాసమే అంతా అని మాకు అర్థం అయ్యింది. మీ చర్మం చక్కగా ఉన్నప్పుడు మీరు రాణి అని మీరు అనుకుంటారు. కానీ మొటిమ రావడం వల్ల యువత యొక్క శత్రువు ఆ సంతోషాన్ని దూరం చేస్తుంది మరియు అన్ని ప్రణాళికలను ఆగిపోయేతట్టు చేస్తుంది!క్లీన్ అండ్ క్లీయర్, అనేది భారత దేశం యువత కి ఒక ఉత్తేజసకరమైన బ్రాండ్. దీని యొక్క ఆధునిక డిజిటల్ చిత్రం 'పింపుల్ హి తో హై' అనే అనే కొనసాగుతున్న కేంపెయిన్ లో భాగమే. బ్రాండ్ యొక్క హామీ ని పొందుపరుస్తూ కొత్త డిజిటల్ చిత్రం తాజా ఆలోచన ని తీసుకు వస్తుంది. యువతి యువకులలో నల్లదణాన్ని మెరుగుపరుస్తూ ఊహించని మార్పులను తెస్తూ వారు ప్రాధాన్యత ని ఇచ్చే వాటి వైపు దృష్టి పెట్టడం కొనసాగించేలా చేస్తుంది.కొత్త డిజిటల్ కేంపెయిన్ యువత జీవితంలో మొటిమాల వల్ల వచ్చే నష్టాల గురించి హైలెట్ చేస్తుంది. మొటిమలు ఎప్పటికప్పుడు అనుకోకుండా వస్తూ ఉంటాయి అవి యువతుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. అటువంటి గందరగోళ పరిస్థితుల మధ్య, క్లీన్ అండ్ క్లీయర్,అనేది యుక్తవయస్సులో మొటిమలు సహజమైన భాగమని నమ్ముతుంది. మొటిమ అనేది ప్రతీదానికి అంతం కాదు అని చూపించాలి అనుకుంటున్నాం అని డి డి బి ముద్ర గరొప్ప యొక్క బృంద సృజనాత్మక డైరెక్టర్, హర్షదా మీనన్ అన్నారు.




### తెలంగాణా ఉద్యమ కారుల 10వ సమావేశానికి ఎమ్ఎల్ఏను ఆహ్వానించిన చీమ శ్రీనివాస్, సురేందర్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో లో జూన్ 2, న ఆల్వాల్ జె. ఎ. సి., వేదిక వద్ద నిర్వహించడం జరుగుతుందని తెలంగాణా రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మెన్ డా. చీమ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటోళ్ల సురేందర్ రెడ్డి లు తెలిపారు. ఆదివారం జూన్ 2, న నిర్వహించే ఈ సమావేశనికి ముఖ్య అతిధుగా హాజరుకావలసిందిగా కోరుతూ మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజా శేకర్ రెడ్డి ని కలసి ఆహ్వానం పత్రికను తెలంగాణా రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం చైర్మెన్ డా. చీమ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డిలు అందజేశారు.. కార్యక్రమానికి హాజరైయందుకు ఏమ్మెల్. ఎ., సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో వారివెంట రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ కాందాల బలుదేవ్ రెడ్డి, ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు కొంటాం యాదిరెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు క్రిష్టఫర్ ఉన్నారు.

### సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి టివి ఫెడరేషన్ నాయకుల పుట్టినరోజు శుభాకాంక్షలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీ తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు %డ% సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు టెలివిజన్ డిజిటల్ మీడియా టెక్నీషియన్స్%డ% వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు బారి కేక్ ను కాట్ చేసి ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలను చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... నేను క్షేమంగా ఉండాలని ఇంత ప్రేమతో నా పుట్టినరోజు వేడుకను చేయడం చాలా సంతోషంగా ఉన్నదనీ, అయితే సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి గా ఎప్పుడైతే టీవీ డిజిటల్ మీడియా కార్మికులు సంతోషంగా ఉంటారో ఆ రోజే నాకు సంతోషకరమైన రోజు అందుకు నేను ఏమి చేయడానికైనా సిద్ధం అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు కె.రాకేష్(నాని) ప్రధాన కార్యదర్శి పి. విజయ్ కుమార్. కోశాధికారి కె.నరేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు బి.మోహన్ రాజ్, ఈ. రమేష్ మాస్టర్ యం. సంపత్ , ఫెడరేషన్ అడ్వైజర్ పి.మురళి జాయింట్ సెక్రటరీలు కె.మధు బి.మహిపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యం. రాజేష్ ఇరిగి నరసింహ రావ్ ,శ్రీమతి దేవి మరియు కమిటీ మెంబర్లు జి.యస్ మూర్తి పి.బాలు ఏ సుదర్శన్ యన్. చంద్ర శేఖర్ రెడ్డి. జాకి శ్రీనివాస్, చంద్ర శేఖర్ రెడ్డి, అక్కినేని శ్రీధర్, కొండమ్మ , శ్రీనివాస్ , ఎడిటర్ రాము, శ్రీనివాస్, రవికుమార్, అంజి వెంకటేశ్వరరావు, భాస్కర్, రాము, ప్రశాంత్, అమర్ దీప్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్అండ్బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, చైతన్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు కలసి శుభాకాంక్షలు తెలిపారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్